క్లుప్తంగా

కాటమయ్య స్వామి గ్రామోత్సవం



గ్రామంలో ఊరేగుతున్న కాటమయ్య స్వామి

బత్తలపల్లి: మండలంలోని సంజీవపురం గ్రామ సమీపంలో వెలసిన కాటి కోటేశ్వరుడి క్షేత్రంలో మూడు రోజులు పాటు భక్తులకు దర్శనమిచ్చిన కాటమయ్యస్వామిని గ్రామ పెద్దలు, ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో గురువారం రాత్రి స్వామి మూలస్థానమైన ఈదుల ముష్టూరుకు తరలించారు. తెల్లవార్లు గ్రామోత్సవం నిర్వహించారు. శుక్రవారం గ్రామంలో కొలువుదీరిన కాటమయ్యస్వామికి గ్రామస్తులు విశేష పూజలు చేశారు. గురవయ్యల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం జంతువులను బలి ఇచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ టీవీ శ్రీహర్ష సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

పోస్టులు పెంచాలని వినతి

కదిరి అర్బన్: స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజీలో మెకానిక్, కోచ్ ఫిల్లర్స్, ఎలక్ట్రీషియన్, జూనియర్ అసిస్టెంట్, మెకానికల్ గ్రేడ్-1, గ్రేడ్-2 తదితర 36 పోస్టులను తగ్గించడం అన్యాయమని నేషనల్ మజ్దూర్ యూనియన్ డిపో సెక్రటరీ భైరిశెట్టి అన్నారు. శుక్రవారం గ్యారేజీలో పోస్టుల సంఖ్యను పెంచాలని కోరుతూ డీఎం మైనుద్దీన్‌కు వినతిపత్రం సమర్పించారు. పోస్టులు తగ్గిండంతో ఉన్న ఉద్యోగులపై పనిభారం పెరిగి నాణ్యత లోపిస్తుందన్నారు.

వీధి దీపాలకు మరమ్మతు

నల్లమాడ: మండలంలోని మసకవంకపల్లి, మూలప్పగారిపల్లి గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ ఎస్.అరుణమ్మ, మాజీ సర్పంచ్ ఎస్. రాంమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు. పని చేయని వీధి దీపాలను తొలగించారు. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయించారు. వీధి దీపాలకు మరమ్మతులు చేయడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

బియ్యం ప్యాకెట్ల వితరణ

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిత్యాన్నదానానికి మండలంలోని బత్తలపల్లి తండాకు చెందిన మూడే నగేష్‌నాయక్, బుక్కే వెంకటేష్ నాయక్ 16 బియ్యం ప్యాకెట్లను శుక్రవారం ఆలయ చైర్మన్ గోపాలకృష్ణకు అందజేశారు.

జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యుడిగా తబ్రేజ్

తనకల్లు: మండల కేంద్రానికి చెందిన షేక్ తబ్రేజ్ జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యుడిగా ఎంపికయ్యారు. శుక్రవారం విజయవాడలో రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అబ్దుల్ ఖాదిర్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యుడిగా ఎన్నిక అయ్యేందుకు సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ సిద్ధారెడ్డికి తబ్రేజ్ కృతజ్ఞతలు తెలిపారు.

మానవ హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర చైర్మన్‌గా రమేష్‌నాయక్

నల్లమాడ: అంతర్జాతీయ మానవ హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర చైర్మన్‌గా మండలంలోని అరవవాండ్లపల్లి తండాకు చెందిన దుంగావత్ రమేష్‌నాయక్‌ను నియమించారు. తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి పదవి ఇచ్చినట్లు రమేష్ నాయక్ తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి



జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న డీఈ శంకర్‌లాల్

కనగానపల్లి: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని డీఈ శంకర్ లాల్ హౌసింగ్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రం లోని జగనన్న కాలనీని ఆయన సందర్శించి, ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. కనగానపల్లిలోని హౌసింగ్ కాలనీలో ప్రస్తుతం 50 ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని, వీటిని త్వరగా పూర్తిగా లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీధర్, హౌసింగ్ ఏఈ చిరంజీవి, డైరెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

కదిరి అర్బన్: ఈనెల 3 నుంచి 6వ తేదీ వరకూ తిరువనంతపురంలో జరిగిన సౌత్ జోన్ సాఫ్ట్ బాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన కీర్తనను శుక్రవారం ఎమ్మెల్యే డా.పీవీ సిద్ధారెడ్డి ఆయన స్వగృహంలో అభినందించారు. కీర్తన స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, పీడీ సంధ్యారాణి పాల్గొన్నారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



తలుపుల: పులిగుండ్లపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి



పుట్టపర్తి అర్బన్: పట్టణంలో ఓట్లు అభ్యర్థిస్తున్న చైర్మన్, కౌన్సిలర్లు



గాండ్లపెంట: పచ్చారుమేకల తండాలో ప్రచారం చేస్తున్న నాయకులు

తలుపుల: ఈనెల 13న జరగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దామని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లక్కసముద్రం, కుర్లి, ఉడమలకుర్తి, బి.కొత్తపల్లి, పల్లవాండ్లపల్లి, నూతనకాల్వ, పులిగుండ్లపల్లి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఓటర్లను గుర్తించి, మన పార్టీ నాయకులకు ఓట్లు వేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రఫీనాయక్, మాజీ సర్పంచులు సూర్యనారాయణరెడ్డి, పయాజ్ అహమ్మద్, సర్పంచ్‌లు సుదర్శన్‌రెడ్డి, కుర్లి శివారెడ్డి, వెంకటనారాయణ, అనూష, టోపీ రమణ, షేక్షావలి, శ్రీరామ్‌రెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ చెన్నకృష్ణారెడ్డి, నాయకులు అంజి, మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, బ్రహ్మరెడ్డి, లోకనాథరెడ్డి, నరసింహులు, సుబ్బయ్య పాల్గొన్నారు.

గాండ్లపెంట: వెన్నపూస రవీంద్రారెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండలంలోని సామాలగొంది, పెద్దతండా, కురుమామిడి గ్రామ పంచాయతీలోని 128 మంది ఓటర్లను కలిసి, ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాతం జగన్మోహన్, కన్వీనర్ పోరెడ్డిచంద్రశేఖర రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, కురుమామిడి సర్పంచ్ సుధాకర్, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు, బీసీ కన్వీనర్ నరసింహగౌడ్, సచివాలయ కన్వీనర్ ఖాజావలీ, గృహ సారథులు గోపాల్‌నాయక్, ఆంజనేయులు పాల్గొన్నారు.

నల్లమాడ: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి వెన్నపూస విద్యాసాగర్‌రెడ్డి మండలంలో ప్రచారం నిర్వహించారు. రెడ్డికుంటతండా, రెడ్డిపల్లి, వంకరకుంట, నల్లసింగయ్యగారిపల్లి, ఆర్.రామాపురం గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గ్రామ సచివాయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కుళ్లాయి నాయక్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ ఏ.గంగిరెడ్డి, సచివాలయ కన్వీనర్ షంషీర్, నాయకులు అంజినాయక్, నాగప్ప, యర్రసూరి, షరీఫ్, చంద్రానాయక్, చక్రధర్ రెడ్డి, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ఓటర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని గోపాలపురం, వెలిచలమల, పడమరనడిమిపల్లి గ్రామాల్లో నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశు, నాయకులు గోవిందునాయక్, ఈశ్వర్‌నాయక్, భాస్కర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి: బుక్కపట్నం మండలంలో పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా జిల్లా యూత్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి, బుక్కపట్నం సర్పంచ్ నాగలక్ష్మమ్మ తదితరులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాగభూషణ, నారాయణ స్వామి, బుచ్చయ్యగారిపల్లి వైస్ సర్పంచ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓడీ చెరువు: వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో నిలిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పార్టీ కన్వీనర్ మద్దే రాజునాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని ఇనగలూరు, మల్లాపల్లి, వనుకువారిపల్లి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను కలసి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచు షేక్ షాజియా, ఎంపీటీసీ వెంకటరమణ, డీలర్ నాగు,శివారెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నల్లచెరువు, కే.పూలకుంట, దామవాండ్లపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి సర్పంచ్ యూసుఫ్, మాజీ ఎంపీటీసీ రమణ, మాజీ సర్పంచ్ అక్బర్, టెంపుల్ డైరెక్టర్ గోవింద్‌రెడ్డి, బషీర్ తదితరులు పాలొన్నారు.

పుట్టపర్తి అర్బన్: పట్టణంలోని వార్డు సచివాలయాలు, రూరల్‌లోని గ్రామ సచివాలయాలు, జిల్లా కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం చేశారు. వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, నెడ్‌క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, వైస్ ఎంపీపీ హనుమంత రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ మల్లిఖార్జున, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, వైస్ చైర్మన్ తిప్పన్న, కౌన్సిలర్లు సూర్యగౌడ్, సాయిగీత, భాస్కర్‌రెడ్డి, నాయకులు రఘునాథరెడ్డి, నారాయణరెడ్డి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డికి మద్దతుగా మండల పరిధిలోని మీర్జాపురం, కొత్తదేవరపల్లి, పాతదేవరపల్లి గ్రామాలలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మటన్ శంకర్, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ చెన్నారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు పోతిరెడ్డి, ఎంపీటీసీ రమణారెడ్డి, శివారెడ్డి, కేశవరెడ్డి, వెంకటరాముడు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



రాజశేఖర్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: పట్టణంలోని 40వ వార్డు కౌన్సిలర్ సుజాత భర్త, వైఎస్సార్‌సీపీ నాయకుడు మట్టిద్దుల రాజశేఖర్ రెడ్డి గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రాజశేఖర్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలి

కనగానపల్లి: ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టే పనుల వివరాలు, ఖర్చును రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయించాలని డ్వామా పీడీ రామాంజనేయులు తెలిపారు. మండలంలో 2021- 22 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధిహామీ పనులపై చేపట్టిన సామాజిక తనిఖీపై శుక్రవారం ప్రజావేదిక నిర్వహించారు. ధర్మవరంలోని ఏపీడీ క్లస్టర్ కార్యాలయం వద్ద ప్రజావేదిక నిర్వహించారు. సామాజిక తనిఖీ బృందం సభ్యులు గ్రామాల వారిగా తయారు చేసిన నివేదికలను అధికారులకు చదివి వినిపించారు. గ్రామాల్లోని క్షేత్రస్థాయి సిబ్బంది పనులు వివరాలు సక్రమంగా నమోదు చేయకపోవటంతో కొన్నిచోట్ల లెక్కలో తారతమ్యాలు కనిపించాయని సామాజిక బృందం సభ్యులు అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో డీసీ రమణారెడ్డి, ఎస్ఆర్‌పీ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఏపీఓ సుధాకర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తలుపుల: విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ ఓబీఆర్ , వేపమానిపేట ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శివతేజ తెలిపారు.

సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం



బ్రోచర్లను అందజేస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

బత్తలపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు, యువజన విభాగం నాయకుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నల్లబోయనపల్లి, ముద్దనపల్లి గ్రామాల్లో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచు గొల్లపల్లి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ‘గుడ్ మార్నింగ్ ధర్మవరం’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ బ్రోచర్లు అందజేశారు. గ్రామంలోని సమస్యలపై అప్పటికప్పుడే అధికారులతో చర్చించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల కన్వీనర్ జయరామిరెడ్డి, ఉప సర్పంచు సాంబశివుడు, నల్లబోయనపల్లి రామ్మోహన్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ సర్పంచు లక్ష్మీనారాయణ, హరినాథ రెడ్డి, ముద్దనపల్లి రమణ, శ్రీనా, మనోహర్, కుమ్మర శేఖర్, కాటమకుంట వెంకటరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కొండారెడ్డి, శివారెడ్డి, ఆదినారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి ప్రమాదకరం

బత్తలపల్లి: గాలికుంటు వ్యాధి సోకిన పశువుల ఆరోగ్యం పూర్తిగా క్షీణించి, చనిపోయే ప్రమాదం ఉందని పశువైద్యాధికారి గుర్నాథరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పత్యాపురం, పత్యాపురం తాండా గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి సోకిన పశువులు నోటిలో, కాళ్ల గిట్టల మధ్య పుండ్లు ఏర్పడుతాయన్నారు. పాడి పశువులకు అయితే పొదుగు ఎండిపోయి ఉంటుందన్నారు. పాల దిగుబడి క్షీణిస్తుందన్నారు. ఈ లక్షణాలుంటే వెంటనే పశువైద్యాధికారిని కలిసి వైద్యం చేయించాలన్నారు. అనంతరం రెండు గ్రామాల్లో 212 పశువులకు టీకాలు వేశారు.

బత్తలపల్లి: గాలికుంటు వ్యాధి నివారణకు ప్రభుత్వం ఉచితంగా టీకాలు అందిస్తోందని బత్తలపల్లి పశువైద్యశాల ప్రాంతీయ సహాయ సంచాలకుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పోట్లమర్రిలో జరుగుతున్న గాలికుంటు వ్యాక్సినేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. మండల వ్యాప్తంగా పశువైద్యాధికారి గుర్నాథరెడ్డి, తాడిమర్రిలో పశువైద్యాధికారిణి స్వర్ణలత ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ కొనసాగుతోందన్నారు.

ఆర్బీకే నిర్మాణాలు పూర్తి చేయండి



గుండువారిపల్లి వద్ద ఆర్బీకే నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ సత్యనారాయణ

అమడగూరు: ఆర్బీకేలను త్వరితగతిన పూర్తి చేసి, రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఏడీఏ సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం గుండువారిపల్లి వద్ద నిర్మిస్తున్న ఆర్బీకే నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. నిర్మాణాలు పూర్తయిన వెంటనే ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తోందని, నిర్మాణంలో జాప్యం ఎందుకని అడిగి తెలుసుకున్నారు. ఆర్బీకేలు అందుబాటులోకి రావడం ద్వారా ప్రభుత్వ పథకాలు రైతులకు చేరుతాయన్నారు. కార్యక్రమంలో ఏఓ జ్యోత్స్న, హౌసింగ్ ఏఈ భానుప్రకాష్ పాల్గొన్నారు.

అమడగూరు: రైతులంతా చిరుధాన్యాల పంటలను సాగు చేసేలా చర్యలు చేపట్టాలని ఏడీఏ సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండల వ్యవసాయ కార్యాలయంలో సిబ్బంది, రైతులతో కలసి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిరుధాన్యాల పంటలతో అధిక లాభాలను గడించవచ్చన్నారు. మారుతున్న కాలానుగుణంగా అధునాతన పద్ధతుల ద్వారా సేద్యం చేయడం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి జ్యోత్స్న, ఏఈఓ షరీఫ్, వెటర్నరీ అధికారి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఎన్‌పీకుంట: ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం కదిరి ఆర్డీఓ రాఘవేంద్ర, తహసీల్దార్ రవినాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నిర్వహణపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎస్ఐ సద్గురుడు, వైద్యాధికారి డాక్టర్ ఆనంద్‌వర్ధన్ పాల్గొన్నారు.

నల్లమాడ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పుట్టపర్తి డీఎస్పీ టీడీ యశ్వంత్ శుక్రవారం పరిశీలించారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ వలీబాషాకు సూచించారు.

ఓడీ చెరువు: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పుట్టపర్తి డీఎస్పీ యశ్వంత్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయ, పట్టభద్రులకు ఒకే ద్వారం వద్ద బూత్‌లను ఏర్పాటు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. ఒకే ద్వారం నుంచి ఓటరు బూత్‌లోకి వచ్చి తిరిగి ఎలా వెళ్తారని ఎస్‌ను ప్రశ్నించారు. రెండు ద్వారాలు ఉండేలా చూడాలన్నారు. స్కూల్ ఆవరణలో ఉన్న రాళ్లు, మట్టి పెళ్లలను తొలగించాలని ఎస్ఐ గోపికి సూచించారు.

బత్తలపల్లి: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను డిప్యూటీ తహసీల్దార్ హరిప్రసాద్‌తో కలిసి తహసీల్దార్ యుగేశ్వరిదేవి తనిఖీ చేశారు. **రామగిరి:** మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్‌ను తహసీల్దార్ నారాయణస్వామి, ఎంపీడీఓ ఆజాద్ శుక్రవారం పరిశీలించారు.

కదిరి టౌన్: పట్టణంలోని బాలుర హైస్కూల్, బాలికల హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు,డీఎస్పీ భవ్యకిషోర్,సీఐ మధు పరిశీలించారు. ఓటర్లకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

16న ఖాద్రీ ఆలయంలో బహిరంగ వేలం

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తూర్పు రాజగోపురం ముందు (ఉట్టి) భాగంలో టెంకాయలు, పూజా సామగ్రి అమ్ముకొనుటకు, సీడీలు, క్యాసెట్లు విక్రయాలు, ఇస్తరాకులు సరఫరా చేయుటకు ఈనెల 16వ తేదీ ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు.

హెచ్‌ఎంపై పోక్సో కేసు నమోదు

తనకల్లు: మండల పరిధిలోని నల్లగుట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఆదినారాయణ విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవరించిన ఘటనపై రూరల్ సీఐ శంకర్‌నాయక్, ఎస్ఐలు రాంభూపాల్, వరలక్ష్మి శుక్రవారం పాఠశాలలో విచారణ చేపట్టారు. బాలికలతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎవరైనా బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని సూచించారు. హెచ్‌ఎం ఆదినారాయణపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ టోర్నమెంట్‌కు ఎంపిక

ధర్మవరం అర్బన్: సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ టోర్నమెంట్‌కు ధర్మవరం క్రీడాకారుడు ప్రదీప్ ఎంపికయ్యాడు. ఉరవకొండలో ఇటీవల ఎస్కే యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చెస్ పోటీల్లో సత్తా చాటాడు. ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకూ తమిళనాడులోని ఎస్ఆర్‌ఎం యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ టోర్నమెంట్‌లో ప్రదీప్ పాల్గొంటాడు.

ముదిగుబ్బ ఎస్ఐకి ప్రశంస



ఎస్పీ ఫక్కీరప్ప నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్ఐ హేమంత్‌కుమార్

ముదిగుబ్బ: ఇటీవల అనంతపురం జిల్లా రాప్తాడులో డెకాయిట్ కేసును ఛేదించడంలో ఎస్ఐ హేమంత్‌కుమార్ టీం కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. శుక్రవారం ఎస్పీ ఫక్కీరప్ప పోలీసులను అభినందించి, ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే ఎస్ఐ హేమంత్‌కుమార్‌ను వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణ రెడ్డి, నాయకులు చంద్రాయుడు, కిరణ్‌మోహన్‌రెడ్డి తదితరులు అభినందించారు.

సమసమాజ నిర్మాణానికి కృషి చేయండి



ప్రేరణ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సత్యసాయి ట్రస్టు సభ్యులు

ప్రశాంతి నిలయం: మనస్సాక్షే మనకు నిజమైన గురువు మార్గదర్శని సత్యసాయి బాబా బోధించేవారిని, ఆయన బోధనను అనుసరిస్తూ యువత ఉత్తమ నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని సమసమాజ స్థాపనకు కృషి చేయాలని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ రాజు పిలుపునిచ్చారు. సత్యసాయి విద్యాసంస్థల ఆధ్వర్యంలో సత్యసాయి సేవా సంస్థలకు చెందిన యువతకు ప్రతి ఏటా 9 నెలల లీడర్ షిప్ ప్రోగ్రాం నిర్వహిస్తారు. శుక్రవారం సత్యసాయి విద్యాసంస్థల ఆడిటోరియంలో ఆరోహన్-2023 పేరుతో మూడు రోజుల సదస్సును ఆర్‌జె.రత్నాకర్‌రాజు, ఆల్ ఇండియా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు నిమిష్ పాండ్యాతో కలసి ప్రారంభించారు. దేశవ్యాప్తంగా సత్యసాయి సేవా సంస్థలకు చెందిన 450 మంది యువతీ యువకులు ఈ సదస్సులో పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు తమ అనుభవాలతో ప్రేరణ అన్న పేరుతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సత్యసాయి యునివర్సిటీ వైస్ చాన్సలర్ సాయి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో ముందుండాలి

గాండ్లపెంట: నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అదే విధంగా సామాజిక సేవలో కూడా ముందుండాలని ఏఓ లక్ష్మీప్రియ అన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం భవనంలో ప్రగతి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సంధ్యారాణి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం సూర్యనారాయణ, సమాఖ్య కార్యదర్శి శైలజాకుమారి పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే దేశ ప్రగతి

ఎన్‌పీకుంట: మహిళా సాధికారతతోనే దేశ ప్రగతి సాధ్యమని ఏపీజీబీ మేనేజర్లు దివాకర్‌రెడ్డి, లక్ష్మీదేవి అన్నారు. శుక్రవారం స్థానిక తిమ్మమాంబ మండల సమాఖ్య కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఏపీఎం రమణప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రెక్కమాను శాఖ ఏపీజీబీ మేనేజర్ లక్ష్మీదేవిని వీఓఏలు శాలువాతో సత్కరించారు. అలాగే ధనియానిచెరువు సచివాలయంలో సర్పంచ్ దిల్షాద్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమారాని, సీసీలు నరసింహారెడ్డి, శ్రీనివాసులు, బాబాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు: స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ వైవీ కౌసల్య మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తుండటం మంచి పరిణామన్నారు. ఎంపీడీఓ పూల నరసింహులు, సర్పంచ్ సరస్వతీ, వైస్ ఎంపీపీ నాగలక్ష్మీ, చౌడేశ్వరీ మహిళా సంఘం అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఏపీఎం వెంకటనారాయణ పాల్గొన్నారు.



శ్రీవారి రథాన్ని లాగుతున్న ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు



నృత్యంతో అలరిస్తున్న చిన్నారులు

గోవిందా.. గోవిందా

ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం శుక్రవారం గోవింద నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రాంగణంలో భక్తుల కాలక్షేపం కోసం ఏర్పాటు చేసిన చిన్నారుల భరత నాట్యం, కూచిపూడి నాట్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్వామివారు శుక్రవారం రాత్రి మోహినీ అవతారంలో తిరువీధులతో పాటు పట్టణంలోని పలు వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవారి కుచ్చుల వాలుజడ చూపరులను ఆకట్టుకుంది.

– కదిరి

క్రమశిక్షణతో చదివితే మంచి భవిష్యత్తు



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

ధర్మవరం: క్రమశిక్షణతో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సరస్వతీ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గతంలో ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థినులకు కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, దాసరి చిట్టి రూ.40 వేల నగదు బహుమతి అందించారు. అనంతరం విద్యార్థినులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కళాశాలలో సరస్వతీ పూజ

అమడగూరు: మండలంలోని శీతిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులు సరస్వతీ పూజను ఘనంగా నిర్వహించారు. సరస్వతీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, ఆశీర్వదించమ్మా చదువుల తల్లీ అంటూ వేడుకున్నారు. అనంతరం పలువురు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రభాకర్, బోధనా సిబ్బంది రఘునాథరెడ్డి, షానవాజ్, ఇందాదుల్లా, ఎల్లప్ప, సూర్యప్రకాష్, గంగన్న, జయరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.